కాలువలు ఇలా..నీరు వెళ్లేదెలా?

- సరస్వతి ఉప కాలువల్లో చెత్తాచెదారం
- పంటలకు ముందుకు వెళ్లని నీరు
- ఆందోళనలో ఆయకట్టు రైతులు



మల్లాపూర్ సమీపంలో కాలువలో పడేసిన మొక్కలు

లక్ష్మణచాంద: ఎస్సారెస్పీ నుంచి మండలానికి వచ్చే సరస్వతి కాలువ గ్రామాల రైతులకు వరప్రదాయిని. ఉపకాలువల ద్వారా రెండు పంటలకు నీరందుతుంది. కాని నేడు ఉప కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి చుట్టూ చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగింది. నీరు కిందకు ముందుకు వెళ్లలేని విధంగా తయారయ్యాయి. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

8,662 ఎకరాల ఆయకట్టు

మండలంలోని లక్ష్మణచాంద, పీచర, రాచాపూర్, వడ్యాల్, బోరిగాం, బాబాపూర్, నర్సాపూర్, పొట్టపెల్లి, ధర్మారం, మల్లాపూర్, మునిపెల్లి, పార్పెల్లి, చింతల్‌చాంద తదితర గ్రామాల్లో సరస్వతి కాలువ, దాని ఉప కాలువలు అయిన డీ 15, 16, 17ల కింద 8,662 ఎకరాల ఆయకట్టు ఉంది. అయితే ఉప కాలువ గట్టున చెట్లను కొట్టి అందులో పడేస్తున్నారు. దీంతో కొట్టుకువచ్చే చెత్త చెట్ల వద్ద చిక్కుకుని నీటి ప్రవాహానికి అడ్డుగా మారుతుంది. దీంతో చివరి ఆయకట్టు పంటలకు నీరు వెళ్లడం లేదు.

కొట్టుకుపోయిన లైనింగ్

వివిధ గ్రామాలకు ప్రవహించే డీ 15,16,17 కాలువలో అనేక చోట్ల లైనింగ్ కొట్టుకుపోయింది.



పొట్టపెల్లి సమీపంలో కాలువలో పెరిగిన చెట్లు

నీటి ప్రవాహం ఎక్కువైనప్పుడు పలుచోట్ల కాలువలకు గండ్లు పడుతున్నాయి. మూడురోజుల క్రితం మల్లాపూర్–మునిపెల్లి సమీపంలోని ఉప కాలువకు గండిపడింది. దీంతో వరి పంటకు నీరు చేరడంతో దెబ్బతింది. ఈ విషయమై పలువురు రైతులు అనేక



ధర్మారం సమీపంలో పోయిన లైనింగ్

మార్లు నీటిపారుదల శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కాలువల్లో చెతాచెదారంతోపాటు చెట్లను తొలగించేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

చెత్త తొలగించాలి

సరస్వతి ఉప కాలువలో చెత్తాచెదారం నిండి ఉంది. నీరు కిందకు వెళ్లకుండా ఉంది. చెత్తాచెదారం తొలగిస్తేనే పంటలకు నీరు వెళ్తుంది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి. **– కుమ్మరి ముత్యం, రైతు, మల్లాపూర్**

లైనింగ్ వేయాలి

ఉప కాలువకు పలుచోట్ల ఇరువైపులా లైనింగ్ చెడిపోయింది. నీటి ప్రవాహం ఎక్కువ ఉన్న సమయంలో కాలువకు గండ్లుపడ్డాయి. ఆయకట్టు పంటలకు నీరు చేరడంతో నష్టం వాటిల్లుతుంది. ఉపకాలువలకు ఇరువైపులా లైనింగ్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. **– కేశం ముత్యం రైతు మల్లాపూర్**

నివేదించాం

ఉప కాలువల మరమ్మతు, లైనింగ్ కోసం ఇదివరకే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాం. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. **– మధుకర్, ఇరిగేషన్ ఏఈ**

నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం వద్దు

- డీఆర్డీవో విజయలక్ష్మి



మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

తానూరు: పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీ నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వద్దని డీఆర్డీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి మంగళవారం ఏర్పాటు సమావేశం నిర్వహించారు. నర్సరీ నర్వహణ పనుల పట్ల గ్రామాల వారీగా వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నర్సరీల్లో వివిధ రకాల మొక్కలను నాటించేలా చూడాలన్నారు. నర్సరీ నిర్వాహకులకు ప్రతీరోజు మొలకలకు నీటిని అందించేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్డులో ఎరువులను తయారు చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది మిగిలిపోయిన కూలీల వందరోజుల పని దినాలను మార్చి 31లోగా వారికి పనులు కల్పించి పూర్తిచేసేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో అబ్దుల్ సమ్మద్, ఎంపీవో నసిరొద్దీన్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీ సందర్శన



లోకేశ్వరం: మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి

లోకేశ్వరం: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను మండల ప్రత్యేకాధికారి రాజా నర్సయ్య మంగళవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. సులభ పద్ధతిలో బోధించాలన్నారు. కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎంపీడీవో వెంకటరమేశ్, ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్, ప్రిన్సిపాల్ అనసూయ ఉన్నారు.

కుభీర్‌లో..

కుభీర్: శ్రమదానంలో భాగంగా కుభీర్ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేక అధికారి శంకర్ మంగళవారం సందర్శించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంపీడీవో నవనీత్‌కుమార్, ఎంపీవో మోహన్‌సింగ్, హెచ్‌ఎం జంగిలి సాయన్న, ఏపీవో హరిలాల్ ఉన్నారు.

పెద్దబెల్లాల్‌లో క్రికెట్ టోర్నమెంట్

కడెం: మండలంలోని పెద్దబెల్లాల్ గ్రామంలో మంగళవారం క్రికెట్ టోర్నమెంట్‌ను బీసీ యూత్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొదాని రమణాయాదవ్, పాకనాటి రాజేందర్ ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీల్లో విజేత జట్టుకు రూ.20 వేలు, రన్నరఫ్ జట్టుకు రూ.10 వేల ప్రైజ్‌మనీ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో తోట రాజేశ్, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం



రావుల రాజును సన్మానిస్తున్న డీఆర్డీవో

బాసర: గణతంత్ర వేడుకల్లో భాగంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన బాసర మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ రావుల రాజు, కొట కార్యదర్శి ఓంకార్ శ్రీనివాస్‌ను ఎంపీడీవో కార్యాలయంలో డీఆర్డీవో విజయలక్ష్మి మంగళవారం సన్మానించారు. ఎంపీడీవో అశోక్ కుమార్, ఎంపీవో గంగాసింగ్, ఏపీవో సదానందచారి, కార్యదర్శులు, టీఏఎఫ్ఏలు ఉన్నారు.

చలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న నాయకులు

కడెం: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈనెల 20న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ‘చలో హైదరాబాద్’ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసగించిందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి దుర్గం లింగన్న, గోనేస్వామి, ప్రసాద్, రాములు, రాజేశ్, నరేశ్, తదితరులు ఉన్నారు.

ఎక్సైజ్ సీఐని కలిసిన నాయకులు



రంగస్వామిని సన్మానిస్తున్న నాయకులు

లక్ష్మణచాంద: ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన రంగస్వామిని నిర్మల్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం మండల గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నాయకులు వేణుగౌడ్, రాజాగౌడ్, గంగాధర్‌గౌడ్, లింబాగౌడ్, రమణగౌడ్, సాయిగౌడ్, సంతోష్‌గౌడ్, బాబుగౌడ్, రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ



పాత ఎల్లాపూర్ కేంద్రంలో చిన్నారి ఎత్తు పరిశీలిస్తున్న శ్రీలత

ఖానాపూర్: మండలంలోని పాత ఎల్లాపూర్, సత్తన్‌పల్లి, రాంరెడ్డిపల్లె, గోసంపల్లె గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత మంగళవారం తనిఖీ చేశారు. సామగ్రి సరుకులను పరిశీలించారు. చిన్నారులు, గర్భిణుల బరువులు, ఎత్తులు విధిగా నమోదు చేయాలన్నారు.

లక్ష్య సాధనకు కృషి చేయండి



పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న మోహన్ రావుపాటిల్

ముధోల్: విద్యార్థులు తమ లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని మోహన్‌రావు పటేల్ ప్రజాట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పటేల్ అన్నారు. మండలంలోని ఎడ్‌బిడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

తానూరు: మండల కేంద్రంలోని భవిత విద్యావనరుల కేంద్రంలో దివ్యాంగుల విద్యార్థులకు మంగళవారం ఫిజియోథెరపీ వైద్యపరీక్షలు నిర్వహించారు. 21 మందికి వైద్యపరీక్షలు చేసినట్లు ఫిజియోథెరపిస్టు శ్రీనివాస్ తెలిపారు. ఐఆర్‌టీ భూమన్న, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న సభ్యులు

భైంసాటౌన్: యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని భైంసా డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని నర్సింహా కల్యాణమండపంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ‘మాదకద్రవ్యాల నియంత్రణ–ఆత్మహత్యల నివారణ’ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్, రామకృష్ణగౌడ్, కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సాప పండరి, జిల్లా వైస్‌చైర్మన్ లక్ష్మణరావు పటేల్, ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి



దిలావర్‌పూర్‌లో పాల్గొన్న డీపీవో శ్రీనివాస్



వద్యాల్‌లో పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో రాధ

దిలావర్‌పూర్: గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా దిలావర్‌పూర్‌లో మంగళవారం పీహెచ్‌సీ పరిసరాలు, పాఠశాల ఆవరణ, గ్రామ రహదారుల్లో పనులు చేపట్టారు. ఆయన పర్యవేక్షించి పలు సూచనలు సలహాలు అందజేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఎంపీవో గోవర్ధన్, ఏపీఎం సులోచనారెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్ ఉన్నారు.

లోకేశ్వరం: గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా చూడాలని మండల ప్రత్యేకాధికారి రాజనర్సయ్య అన్నారు. మండల కేంద్రంలోని అంగవాడీ కార్యకర్తలు మంగళవారం శ్రమదానంలో భాగంగా పిచ్చిమొక్కలు తొలగించారు. ఎంపీడీవో వెంకటరమేశ్, ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్ ఉన్నారు.



లోకేశ్వరంలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న మండల ప్రత్యేకాధికారి రాజనర్సయ్య

లక్ష్మణచాంద: ‘గిట్లుంటే రోగాలు రావా’ శీర్షికన సోమవారం సాక్షిలో ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో రాధ స్పందించారు. అన్ని గ్రామాల్లో ఈనెల 15వ తేదీ వరకు పారిశుద్ధ్యం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం పలు గ్రామాల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఎంపీవో అమీరఖాన్‌తో కలిసి పరిశీలించారు.

స్నేహితుడికి అండగా..



గణేశ్ కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

మామడ: మండలంలోని నల్దుర్తి గ్రామానికి చెందిన రొడ్డ గణేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. మామడ ఉన్నత పాఠశాలలో 2006–07 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు మిత్రుడికి అండగా నిలిచారు. రూ.52,500 నగదును మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. గణేశ్ వారం క్రితం బైక్‌పై చేనుకు వెళ్తుండగా అదుపుతప్పి కింద పడగా తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆపరేషన్ కోసం డబ్బులు అవసరం కాగా, విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు ప్రవీణ్, ప్రసాద్, ఫహీం, స్వప్న, హేమలత, అభినయలు గణేశ్ భార్యకు ఆర్థికసాయం అందించారు.

‘పది’ పరీక్షలపై అవగాహన

ముధోల్: మండల కేంద్రంలోని రబీంద్ర పాఠశాల విద్యార్థులకు మంగళవారం పదో తరగతి పరీక్షలపై ఆన్‌లైన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ సాయినాథ్ తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

రేషన్‌షాపుల తనిఖీ

నిర్మల్‌టౌన్: జిల్లాలోని లక్ష్మణచాంద, సోన్, ఖానాపూర్, నిర్మల్ మండలాల్లోని పలు రేషన్‌షాపులను పౌరసరఫరాల శాఖ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. డీలర్లు నిర్ణీత సమయాల్లో షాపులను తెరిచి, పేదలకు రేషన్ బియ్యం ఇవ్వాలన్నారు. షాపు పరిసరాల్లో శుభ్రత పాటించాలన్నారు. టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీ శ్రీధర్‌రెడ్డి, అధికారులు శేఖర్‌రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస్‌రావు, సుదర్శన్‌రెడ్డి, డీటీలు కార్తీక్, రంజిత్ తదితరులు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

లక్ష్మణచాంద: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఈడీఐఐ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షాపును మంగళవారం ఆయన ప్రారంభించారు. మండలంలోని ఐకేపీ మహిళలు చేతితో తయారు చేసే వస్తువులు, మిల్లెట్స్‌తో వివిధ పోషక పదార్థాల తయారుపై శిక్షణ ఇచ్చారు. ఆ వస్తువులను విక్రయించేందుకు మండల కేంద్రంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు డైరెక్టర్ భూపతి, సమన్వయకర్త రవి, మాస్టర్ ట్రైనర్ అలేఖ్య పాల్గొన్నారు.

పార్వేట ఉత్సవం



అడవిలో వేటకు వెళ్తున్న స్వామివారు

కడెం: మండలంలోని దిల్దార్‌నగర్, ఎలగడప, సారంగపూర్ సమీపంలోని శ్రీ అక్కకొండ లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గో రోజు పార్వేట ఉత్సవం నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి సమీప అటవీ ప్రాంతంలో వేటకు వెళ్లారు. అర్చకుడు వొద్దిపర్తి వంశీకృష్ణామాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు జగ్గారావు, తదితరులు ఉన్నారు.

వేంకట లక్ష్మీనృసింహస్వామి ఉత్సవాలు



గోదావరి జలాలతో మహిళలు

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో గల గుమ్ములవాడలోని శ్రీవేంకట లక్ష్మీనృసింహస్వామి ద్వితీయ వార్షిక ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకుడు నిమ్మగడ్డ శ్రీనివాస్‌శర్మ, పండితుడు విష్ణుంభట్ల రాజశేఖర్‌శర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన, పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకముందు మహిళలు ఊరేగింపుగా స్థానిక గోదావరి నుంచి జలాలను ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం స్వామివారికి జలాభిషేకం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

కనుల పండువగా శివపార్వతుల కల్యాణం



కల్యాణ తంతు జరిపిస్తున్న వేదపండితులు

మామడ: మండలంలోని పొన్కల్‌లో నూతనంగా నిర్మించిన శివాలయంలో సోమవారం రాత్రి శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి వీక్షించారు. డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు శివాలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు.

మల్లన్న పల్లకీ ఊరేగింపు



ఊరేగిస్తున్న భక్తులు

తానూరు: మండలంలోని ఎల్వి గ్రామంలో మంగళవారం మల్లన్న దేవున్ని పల్లకీ ఊరేగింపు నిర్వహించారు. ముధోల్ మండలం ఎడ్‌బిడ్ గ్రామం నుంచి వారం క్రితం ప్రారంభమైన పల్లకీ ఊరేగింపు మంగళవారం ఎల్వి గ్రామానికి చేరుకుంది. ఈ ఊరేగింపు గ్రామ వీధుల గుండా సాగింది. దీంతో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

మల్లన్న దేవుని జాతర ప్రారంభం

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో మంగళవారం మల్లన్న దేవుని జాతర మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. అర్ధరాత్రి మల్లన్న దేవుని కల్యాణం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

ఆలయ వార్షికోత్సవం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ 35వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఉదయం పట్టణంలోని పురవీధుల గుండా రథోత్సవం చేపట్టారు. బుధవారం వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమంబల కల్యాణం ఉంటుందని ఆలయ అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్ తెలిపారు. అనంతరం అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు.

కార్మికులను కొనసాగించాలి

సోన్: మండలంలోని గంజాల్ టోల్‌ప్లాజా వద్ద సమ్మె చేస్తున్న కార్మికులను కొనసాగించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నాటికి వీరి సమ్మె 19 రోజూ చేరింది. ఈ సమ్మెకు సురేష్ మద్దతు తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. యూనియన్ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గంగాధర్, రాజేశ్వర్,నవీన్, సహాయ కార్యదర్శులు గంగాధర్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో కూర్చున్న కార్మికులు →



ఓటర్ల జాబితా విడుదల

నర్సాపూర్(జి): మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో తిరుపతిరెడ్డి మంగళవారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించి ఓటర్ల జాబితా విడుదల చేశారు. నర్సాపూర్ (జి)–2, రాంపూర్–1, చాక్‌పల్లి–1, తురాటి–1, గొల్లమాడ–1, కుస్లీ–1 మొత్తం 7 ఎంపీటీసీలు, 1 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా వాటి పరిధిలో 20,231 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం 38 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఓటరు జాబితాలను పంచాయతీల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యదర్శులు వెంకటేశ్, శివకుమార్, కృష్ణ పాల్గొన్నారు.

నకిలీ డీ-1 పట్టాలు రద్దుచేయాలి

మామడ: నకిలీ డీ–1 పట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని న్యూలింగంపల్లి గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. పట్టాలు రద్దు చేసి భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వరి పంటల పరిశీలన

సోన్: మండల కేంద్రంలో వరి పంటలను ఏవో వినోద్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. పంటలో కాండం తొలుచు పురుగు ఉధృతిని గుర్తించారు. దీని నివారణకు పిచికారీ చేయాలన్నారు. ఏఈవో జాదవ్ ఉమామహేశ్వరి, రైతులు తదితరులు ఉన్నారు.